ISSN 0971-278X

# ప్రజాసాహితి

ఏప్రిల్ 2012 సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక వెల: రూ. 10



భర్త ఆయురారోగ్యాలను
మంగళ సూత్రాలుగా
కట్టుకున్న స్త్రీ
తన జీవన భద్రతను
పూజా మందిరంలో
వెతుక్కుంటుంది
పరలోకంలో మోక్షానికి
నవ గ్రహాల సాక్షిగా
హామీ నిచ్చే మతం
ఇహలోకంలో ధనానికి
దాసోహమంటుంది
విచిత్ర వికృత మౌఢ్యాలకు
వాహకమయే గ్రహచారం
భక్తి పరిశ్రమకు వ్యాపార
సాధనమవుతుంది
ధనమూ-మతమూ సం'యుక్తం'గా
చేసే సవరింపు
క్షీణ సంస్కృతీ త్రాసు
స్థితిని చాటుతుంది

347

కథలు: ఐడియాలు అమ్మబడును
బంగారు పంజరం
పరిచయం: సి.వి. "వర్ణ వ్యవస్థ"
సంభాషణం: మాఫియా సినిమాలపై

# దిష్టిబొమ్మ



దీర్ఘ కవిత

**పెట్టుబడికి** కనికరం ఉండదు
కత్తి కన్నీరు కార్చదు
పులెప్పుడూ పాలు తాగదు
వస్త్రాన్ని అగ్గిపెట్టెలో మలిచి
వేళ్ళు పోగొట్టుకున్న నా జాతి నైపుణ్యం
ఆకలి చావుగా మారినప్పుడే
మాయల ఫకీరు అసలు రూపం బైటపడింది
నిన్న చచ్చిందనుకున్న
వలసవాద గొంగళి పురుగు
నేడు సీతాకొక చిలుకలా వచ్చివాలింది
ఈ గ్లోబలైజేషన్ గారడితో
ద్రోహం ద్రోహంలా ఉండదు
అది ఫ్యాక్టరీ గుండెల మీద లాకౌటై
కొన ప్రాణంతో అల్లాడుతున్న చేతి వృత్తులకు
బ్రతికుండగానే చితి పేరుస్తుంది
ఎవడి జీవితం వాడి చేతుల్లో లేక పోవటమే
దిష్టిబొమ్మ మనకు అందించే చివరి సందేశం
ఇక్కడ ప్రతి ఒక్కడికి
పుట్టుకొక్కటే తీపిగుర్తె
చావు నయావలస తలారీ చేతిలో
రాసిపెట్ట బడింది
ఈ పెట్టుబడుల చదరంగంలో
నెత్తురూ, గాయమూ కనిపించని
కంప్యూటరైజ్డ్ వేట నడుస్తుంది వేట
చెమట చుక్క మీద ఎప్పుడైతే పెట్టుబడుల్ని నాటి
ఎప్పుడైతే ఎగ్జిట్ పాలసీలు నాటి
ఎన్నడైతే ప్రపంచ మార్కెట్ సృష్టించారో
అప్పుడే సైరన్ కూత కనిపించని యుద్ధంలోకి నెట్టబడింది
దిష్టిబొమ్మ నా జాతి నెత్తురు పిండి
మంత్రదండం దాహం తీర్చినప్పుడే
ఎంగిలి మెతుకులు నాకే కుక్కగా మారింది
మాయల ఫకీరు సృష్టించిన మార్కెట్ ఎకానమీ మాయాజాలంలో
కత్తి కన్నీరు పెట్టడం నేర్చుకుంది.
పులి
మేకకు పాలు తాపటం నేర్చుకుంది
నేను ఏం మాట్లాడుతున్నానో
ఎవరి గురించి మాట్లాడుతున్నానో
దేని గురించి ఆందోళన చెందుతున్నానో
నీకు అర్థం కావటం లేదుకదూ!
మనిషీ!
ఆకలేస్తుంది కదూ?
ఆకలి
ఎక్కడ చూసినా ఆకలి
దేశాల నిండా కరువులా విస్తరించి
రాక్షస బల్లిలా అవురావురు మంటున్న ఆకలి
మనిషి అన్నంతో ఆకలి తీర్చుకుంటాడు
దిష్టిబొమ్మ అప్పుల్లో ఆకలి తీర్చుకుంటుంది
మాయల ఫకీరు అడ్డమైన గడ్డితిని ఆకలి తీర్చుకుంటాడు.
ఎంత తిన్నా మంత్రదండం ఆకలి తీరదు
అది ఆకాశమంత నోటితో
సముద్రమంత కడుపుతో
ఎంత తిన్నా ఆకలి తీరదు
దానికి మార్కెట్లు కావాలి
ప్రపంచ మార్కెట్లు కావాలి
సరళీకృత విధానాల హెరాయిన్ మత్తులో
దిష్టిబొమ్మ వెర్రెత్తి ఊగుతుంది
ప్రైవేటీకరణ జూదంలో
ఫ్యాక్టరీలను పణం పెడుతుంది
ప్రపంచ పటం మీద పెట్టుబడుల ఊరేగింపుల్ని చూసి
ఎప్పుడో చచ్చిన ఆంగ్లోశాక్సన్ సైతాన్ ఆత్మ
సమాధిలో నుంచి లేచి కేరింతలు కొడుతుంది
అంకుల్ శాం ఏడుసంద్రాల కవతల కూర్చుని
చిద్విలాసంగా నవ్వుతుంటాడు
బొంబాయి ప్లాను కోకిలలా కూస్తుంది.
బనానా రిపబ్లిక్ శిథిలాల మీద నాటిన
బహుళజాతి మంత్రదండం
తృతీయ ప్రపంచ దేశాల మీద విస్తరించినప్పుడే
ద్రోహం ప్రపంచ మార్కెట్టయి మాయచేసింది
ఎగ్జిట్ పాలసీ సువర్ణ కరచాలనమై
గుండెలకు హత్తుకున్నప్పుడే
మనిషి ఊపిరి మీద కత్తి దిగింది
డాలర్ సంక్షోభం గ్లోబలైజేషన్‌గా మారినప్పుడే
రిట్రెంచ్‌మెంట్ విషపాత్ర
నా దేశాన్ని సోక్రటీస్‌ను చేసింది
ఎగ్జిట్ పాలసీ
లాకౌటై
పొగగొట్టం మీద పద్మవ్యూహాలు నాటి
నెల్లిమర్లను వెంటాడి చంపింది
శంకర్ గుహనియోగి నెత్తుటి మడుగైనప్పుడే
శత్రువెవడో మిత్రుడెవడో తేలిపోయింది.
నిన్నటి స్వరాజ్యనిధి
నేడు అంతర్జాతీయ నిధై
చావు ఖర్చుల్ని దానం చేసినప్పుడే
ప్రపంచ వాణిజ్యం నన్ను బానిసను చేసింది
ఇక్కడ దేశ ద్రోహులు జాతినేతలై
చరిత్ర కెక్కుతున్నారు.
దేశభక్తులు దేశద్రోహులై చీకట్లో మగ్గుతున్నారు
దళారీ టాటా భారత రత్నమై ఊరేగుతున్నాడు

పి.విద్యాసాగర్

visit us @ www.prajaasaahithi.com

# ప్రజాసాహితి

జనసాహితి ప్రచురణ

సాహిత్య సాంస్కృతికోద్యమ మాసపత్రిక

సంపుటి : 35 సంచిక : 9 347 ఏప్రిల్, 2012

గౌరవ సంపాదకుడు
నిర్మలానంద

ప్రధాన సంపాదకుడు
**కొత్తపల్లి రవిబాబు**
సంచారవాణి: 9490196890
ravibabujs@yahoo.co.in

జనసాహితి ప్రధాన కార్యదర్శి **మారిన** చిరునామా:
**దివికుమార్,**
divikumar1949@yahoo.com
8/28, సిమెంటు ఫ్యాక్టరీ పోస్టాఫీసు వెనుక,
లోటస్ ల్యాండ్, కేదారేశ్వరపేట,
విజయవాడ-520 003
ఇల్లు: 0866-2538890 సెల్లు: 9440167891

రచనలు, పుస్తకాలు పంపవలసిన చిరునామా
**పి.ఎస్.నాగరాజు,**
సంపాదకుడు
7-15-17, న్యూ కాలనీ,
ప్రశాంతి విద్యానికేతన్ ఎదురుగా,
శ్రీకాకుళం-532001,
సంచారవాణి: 9441913829

| | |
|---|---|
| వ్యక్తులకు సం॥ చందా | రు. 120-00 |
| ఐదేళ్లకు | రు. 600-00 |
| పదేళ్ళకు | రు. 1000-00 |
| సంస్థలకు సం॥ చందా | రు. 200-00 |
| విదేశాలకు సం॥ చందా | 50 డాలర్లు |

చందాలు పంపవలసిన చిరునామా :
28-9-1, జలీల్‌వీధి,
అరండల్ పేట, కారల్‌మార్క్సురోడ్,
విజయవాడ-520002
ఫోన్: 98486 31604

**చందాలు, విరాళాలు**
మనియార్డరు, డి.డి.ల. ద్వారా పంపండి.
చిరునామా స్పష్టంగా తెలియ జేయాలి.
డి.డి.లపై 'ప్రజాసాహితి, విజయవాడ' అని రాయండి

ముఖచిత్రం : ఐడియాలు అమ్మబడును-కథకు అలెగ్జాండర్ చిత్రం : దివికుమార్ ముఖపత్రం
2వ అట్ట : దిష్టిబొమ్మ -9 (దీర్ఘకవిత), పి. విద్యాసాగర్
3వఅట్ట : బెర్నాడ్ డాడ్ కవిత
4వఅట్ట : వఝల శివకుమార్, జీవన్ కవితలు

| | | | |
|---|---|---|---|
| ✦ సంపాదకీయం | : బండచాకిరీ, బట్టీచదువుల బందీగా-బాల్యం | | 3 |
| ✦ కథలు | : బంగారు పంజరం | - సిహెచ్.మధు | 11 |
| | : ఐడియాలు అమ్మబడును | - అయినాల కనకరత్నాచారి | 34 |
| ✦ పరిచయవ్యాసాలు | : సి.వి. రచన "వర్ణవ్యవస్థ" | - ఏ.ఎన్.నాగేశ్వరరావు | 5 |
| | : "బ్లడ్ ఇన్ ద మొబైల్" | - వి.రాధిక | 13 |
| ✦ సమీక్షలు | : భారత స్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రప్రదేశ్ ముస్లింలు | - డా॥కత్తి పద్మారావు | 15 |
| | : మల్లిపురం జగదీష్ కథలు:శిలకోల | - బి.వి.ఎన్.స్వామి | 21 |
| ✦ సినిమా సమీక్ష | : బిజినెస్‌మేన్ | - చోడవరం రామకృష్ణ | 40-42 |
| ✦ సంభాషణం | : మాఫియా అంటే నల్లడబ్బు పోలీసులు, కోర్టులు | -ప్రజాసాహితి సంపాదకవర్గం | 40-42 |
| ✦ కవితలు | : దిలావర్,తమ్మినేని అక్కిరాజు(10), బాలసుధాకరమౌళి(14), సప్రం గణేష్‌బాబు(18), శిఖా ఆకాష్(19), చిత్తలూరి(27), | | |
| ✦ వ్యంగ్యం | : ఆకు ఆద్రోస్తోంది దేవీ,కుంచెం జలుగు- డి.ఆర్. ఇంద్ర | | 26 |
| ✦ ధారావాహికలు | : పాశ్చాత్య సాహిత్య పరిచయం-21 ఆ నలుగురు | - ముక్తవరం పార్థసారధి | 28 |
| అనువాద నవల | : హిరోషిమా-8 రచన: రోమన్‌కిమ్-అను : కొడవటిగంటి కుటుంబరావు | | 30 |
| ✦ శీర్షికలు | : సాహిత్య పత్రికల ప్రారంభ సంపాదకీయాలు - 25. 'హేతువాది' | | 20 |
| | : స్వీయచరిత్రలు-21 - సత్తిరాజు సీతారామయ్య | | 22 |
| | : బాలసాహితి: - డా॥బి.ఆర్.అంబేద్కర్ (లఘు నాటిక) | | 24,25 |
| | : మన తెలుగును రక్షించుకుందాం విశ్వవిద్యాలయాలు: సంస్కృత, మాతృభాషలు - గురజాడ అప్పారావు | | 37 |
| | : ఉత్తరాలు : డి.నటరాజ్ | | 21 |
| | : స్పందన-ఆధ్యాత్మిక సామ్రాజ్యాల్లో ఆధునిక భక్తి పరిశ్రమ | | 39 |
| ✦ కలగూరగంప-1 | : జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ | | 43 |
| 2 | : విద్యాసాగర్ నాటియాల్ మరణం | | 44 |
| | : చైతన్యవాహిని | | 45 |
| | : ఈ పుస్తకాలు అందాయి | | 47 |
| ✦ అక్షర నివాళి-31 | : కరుణకుమార | - సింగంపల్లి అశోక్‌కుమార్ | 48 |


డి.టి.పి., కవర్ కలర్ డిజైన్ : ప్రగతి గ్రాఫిక్స్, విజయవాడ

# ప్రజాసాహితి భవన నిధికి విరాళాలు అందిస్తున్న సాహిత్యాభిమానులకు మనవి

మే 2010 సంచికలో మొట్టమొదటిగా 'ప్రజాసాహితి' భవననిధికి విజ్ఞప్తి చేయగానే పాఠకులు, అభిమానులు, 'ప్రజాసాహితి' పట్ల తమ ఆదరాభిమానాలను ప్రదర్శించి ఆర్థిక హార్దిక సహకారాలనందించడం ప్రారంభించారు.

35 మంది రచయితలు ఈ నిధికి సహకరించమని కోరుతూ అన్ని పత్రికలలో ఒక విజ్ఞప్తి చేశారు. వీరందరికి కృతజ్ఞతలు.

ఎప్పటికప్పుడు ఈ నిధి వివరాలూ, కార్యాలయ నిర్మాణ దశల గురించి పాఠకులకు తెలియజేస్తూ వున్నాం.

కార్యాలయం కోసం బెజవాడలో విజయాటాకీస్ పరిసరాల్లో 145 గజాల స్థలాన్ని 30 లక్షల రూపాయలకు రిజిష్టరు చేయించాము. అభిమానుల నుండి అప్పు తీసుకుని ప్రస్తుతానికి రెండు స్లాబులుదాకా వేశాం.

ఇప్పటికి $25^1/_2$ లక్షల రూపాయలు మాత్రమే భవననిధికి సమకూడాయి.

ఒక సాహిత్య పత్రిక కార్యాలయం కోసం స్పందిస్తున్న రచయితలకు, అభిమానులకు కృతజ్ఞతలు. ఈ భవన నిర్మాణంలో తెలుగునాట వున్న రచయితలందరూ పాలుపంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. విరాళాలిచ్చిన వారి పేర్లన్నీ కార్యాలయంలో వుంచే ఒక గ్రంథంలో నమోదు చేస్తాము. ఎప్పటికప్పుడు 'ప్రజాసాహితి'లో ప్రచురిస్తూ వుంటాము.

ఆర్థిక సహాయమేగాక, కార్యాలయానికి కావలసిన వాటిని వస్తురూపంలో కూడా విరాళాలుగా స్వీకరించదలిచాము. అంటే కుర్చీలు, బీరువాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు, ఫ్యాక్స్, జిరాక్స్ మొదలైనవేకాక పాతవీ, కొత్తవి గ్రంథాలు, రచయితల రచనల సంపుటులు కూడా అందజేయవచ్చు.

బెజవాడ
27.3.2012

–సంపాదకవర్గం, ప్రజాసాహితి

| తేదీ | పేరు | పైకం |
|---|---|---|
| 27-1-2012 | వరకు గత వసూళ్ళు : | 24,37,187 |
| 1-2-2012 | కె.చిన్నయసూరి, హైదరాబాదు | 2,000 |
| 2-2-2012 | ఎం.గంగాధరరావు, హైదరాబాదు | 20,000 |
| 2-2-2012 | ఏ.వి.రాఘవరావు, హైదరాబాద్ | 1,000 |
| 2-2-2012 | పి.రామకోటేశ్వరరావు, ఖమ్మం | 5,000 |
| 3-2-2012 | ఖాదర్ బాషా, కనిగిరి | 15,000 |
| 6-2-2012 | ఉప్పలపాటి విజయలక్ష్మి, విజయవాడ | 2,000 |
| 7-2-2012 | షేక్ సమద్, కనగాల | 5,000 |
| 8-2-2012 | మలినేని నారాయణప్రసాద్, విజయవాడ | 5,000 |
| 8-2-2012 | చలసాని రాధాకృష్ణదాస్, విజయవాడ | 1,000 |
| 8-2-2012 | మక్కపాటి వెంకటరత్నం, బ్రాహ్మణకోడూరు | 2,000 |
| 10-2-2012 | ఒక అభిమాని, చెన్నై | 15,000 |
| 17-2-2012 | ఎం.పుల్లయ్య, నరసరావుపేట | 5,000 |
| 21-2-2012 | మాగంటి సూర్యం, భద్రాచలం | 5,000 |
| 21-2-2012 | క్రోవి సుబ్బలక్ష్మి, విజయవాడ | 25,000 |
| 22-2-2012 | డా॥రావి రంగారావు, మచిలీపట్నం | 1,000 |
| 28-2-2012 | డా॥ వెలగా వెంకటప్పయ్య, తెనాలి | 1,000 |
| 14-3-2012 | డా॥ పి. దక్షిణామూర్తి, తెనాలి | 2,000 |
| 28-1-2012 నుండి 31-3-2012 వరకు | | 1,12,000 |
| ఇప్పటికి అందుకున్న మొత్తం | | 25,49,187 |

ఆన్‌లైన్‌లో విరాళాలు పంపేవారు
కెనరాబ్యాంకు, గవర్నర్ పేట, విజయవాడ
ప్రజాసాహితి పేరుతో గల
"అకౌంట్ నెం. **0680101004936** కు పంపించి
మాకు తెలియజేయగలరు.
సంచారవాణి : 94901 96890

ఏప్రిల్ 30-శ్రీశ్రీ జయంతి; బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం:

సంపాదకీయం

# బండచాకిరీ, బట్టీ చదువుల బందీగా బాల్యం!

పొద్దు పొడిచిన దగ్గరనుండి
పొద్దుగూకిన ఆనక కూడా
చాకిరీ పళ్ళచక్రాలకింద
నుజ్జునుజ్జయ్యే పనివాళ్ళకూ కలలుంటాయి!

కళ్ళు తెరిచిన నుండి
రెప్పవాల్చే వరకూ
పుస్తకాల బట్టీలో
ఈసడింపు ఈటెల్లో
కుమిలిపోయే చిన్నారులకూ కలలుంటాయి!

**"శాంతములేక ఏకాంతముగా**
**దిగ్భ్రాంతిలో మునిగి గుటకలువేస్తూ**
**మెటికవిరుస్తూ ఇటకూర్చుండిన**
**ననుచూస్తుంటే నవ్వొస్తోందా?!"**

- అని శ్రీశ్రీ అంతటి ప్రజాకవితాతేజం కలంకూడా ఈ దేశం పిల్లల్ని చూసి సిగ్గుతో చివికిపోయింది!

నేటి భారతదేశంలో బాలకార్మికులు 115 మిలియన్లున్నారు. పేద కుటుంబాల ఆదాయంలో దాదాపు 37 శాతం బాలకార్మికుల చాకిరీనుంచే వస్తోందని ఒక అంచనా.

రాజస్థాన్ రంగురాళ్ళలో, ఆఫ్ఘనిస్తాన్ బొమికల వ్యాపారపు సమాధుల్లో, పాకిస్థాన్ తివాచీ పరిశ్రమలో, మార్కాపురం పలకల్లో, శివకాశీ బాణసంచా కర్మాగారాల్లో, ఇప్పుడిప్పుడే ఫ్రాంక్ పాల్సన్ డాక్యుమెంటరీతో (ఈ సంచికలోనే 'బ్లడ్ ఇన్ ద మొబైల్' డాక్యుమెంటరీ పరిచయ వ్యాసం చూడండి) బయట సభ ఆర్డీ కాంగో గనుల్లోని నికృష్ట జీవన, బాలకార్మిక బానిసత్వంలో ఈ వ్యవస్థ ఎంత కుళ్ళి, పురుగులు పట్టిపోయిందో ఋజువు పరుస్తున్నాయి!

పదవతరగతి తెలుగుపరీక్షలో "బాలకార్మిక వ్యవస్థ - నిర్మూలన" గురించి ఎన్ని వందలసార్లు వ్యాసరూప ప్రశ్న ఎదురైనా-ఆ బాలకార్మికుల బండచాకిరీ కష్టాలునుండి వారు గానీ ఈ సృజన రాహిత్యపు గొట్టు మార్కుల చదువులనుండి వీరుగానీ పసిలోకం ఇప్పటికీ విముక్తి కానేలేదు!

తల్లీతండ్రీ ఆదరణ కరువై, పేదరికం బరువై, చాకిరీ తప్పనిసరై, బడికి వెలియై, పసితనం గాయమై బాలకార్మికులైన స్థితి ఒకటి ఉందని అందరూ అంగీకరిస్తూనే వున్నారు!

ఈ విషాదానికి తోడు-

"సీతాకోకచిలుకవై వికసించాల్సిన బాల్యం
పుస్తకాల వత్తిళ్లలో చితికిపోయింది
సృజన గువ్వలు కావాల్సిన బాల్యం
పరీక్ష ప్రశ్నలుగా మిగిలిపోయింది
గమ్యంకోసం వెతకాల్సిన బాల్యం
బడి పశువులై గిరికీలు కొట్టాల్సి వచ్చింది"

అంటూ పదవ తరగతి విద్యార్థులు పి.భీమశంకర్, అనిల్‌కుమార్ పండా ఉద్వేగపూరితంగా ఒక కవిత('ప్రజాసాహితి' మార్చి 2012-బాలసాహితి)లో వ్యక్తమయ్యారంటే-తల్లితండ్రులూ, పోషణా, చదువుసంజలూ, తిండీబట్టా ఇన్నున్నా జీవితాన్ని వెలిగించలేని, సంతోష చంద్రశాల కాకుండచేసే విషకోరలేవో మెత్తగా దిగబడుతున్నాయన్నమాట!

"నకనక ఆకలి
నమలిన పేగుల
పెయ్యికాలి నువు పడుకున్నా
అయ్యో! పాపం అనుకోడు
పోనీ పసివాడనుకోడూ
కనికరించడూ యజమానీ"
(భూపాల్-కవితనుండి-'ప్రజాసాహితి' ఏప్రిల్ 2008)

ఇలాంటి బాలకార్మికవ్యవస్థగానీ,

"పక్షుల రెక్కలనిండా
స్కూలు పుస్తకాలు
ఇక ఎగరవు-ఇక పాడవు"

(బి.వి.వి. ప్రసాద్ హైకూ) అనే చదువుల రాపిడిలోని కొత్త రకం బాలకార్మిక వ్యవస్థగానీ విషాదరాగాలే వినిపిస్తున్నాయి.

ఈ సిగ్గూ ఎగ్గూలేని పదవీవ్యాపారుల అవినీతిపాలన కారణంగా అన్నింటితోపాటు 'రేపటి పౌరులు' ఎలా మసిబారి, కునారిల్లుతున్నారో-తలచుకుంటే 'నవభారత నందనం' చీడపట్టి పోతోందని అర్థమై హృదయం బరువెక్కి పోతుంది.

ఒక బాల్యానిది గుండెల్ని కాల్చే ఆకలిమంట! ఇంకో బాల్యానిది సృజనాత్మకంగా ఎదగనివ్వని వ్యవస్థీకృత అణచివేత!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=699**

*** 

**Read the previous issues of Praja Sahiti @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=58**